

50వ డివిజన్ వాసులతో మాట్లాడుతున్న మేయర్ సునీల్‌రావు



31వ డివిజన్ వాసులకు నగర అభివృద్ధి గురించి వివరిస్తున్న మేయర్ సునీల్‌రావు

# బీఆర్ఎస్ హయాంలోనే నగరం అభివృద్ధి

- మేయర్ యాదగిరి సునీల్‌రావు
- 31, 50వ డివిజన్లలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌కు మద్దతుగా ప్రచారం

కార్పొరేషన్, నవంబర్ 6: సీఎం కేసీఆర్ పాలనలోనే నగరం అభివృద్ధి చెందిందని, అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే కేసీఆర్ నాయకత్వాన్ని బలోపేతం చేయాలని మేయర్ యాదగిరి సునీల్‌రావు ప్రజలకు పిలుపునిచ్చారు. నగరంలోని 31, 50వ డివిజన్లలో గల తిరుమలనగర్, గణేశ్‌నగర్, లక్ష్మీనగర్, రాఘవేంద్రనగర్, గాయత్రీనగర్ ప్రాంతాల్లో సోమవారం ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఆయా చోట్ల మేయర్ మాట్లాడుతూ, పదేళ్ల సీఎం కేసీఆర్ పాలనలో కరీంనగర్ ఎంతో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చేందుకు మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. సమైక్య పాలనలో నగరంలో పదేళ్ల కాలంలో పాలకవర్గం పది లక్షలు వ్యయం చేసి అభివృద్ధి పనులు చేసే పరిస్థితి ఉండేది కాదని, కాని తమ నాలుగేళ్ల పాలకవర్గంలో రూ. వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఇటీవల రూ.133 కోట్లతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించగా, వేగంగా జరుగుతున్నాయన్నారు. నగరాభివృద్ధి కోసం పని చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలిపాక అంజయ్య, లెక్కల స్వప్న-వేణు, ఆయా డివిజన్ల ప్రజలు పాల్గొన్నారు.

### 37వ డివిజన్‌లో..

దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి కోరారు. నగరంలోని 37వ డివిజన్‌లో ఆమె బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ పాలనలో కరీంనగర్ ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. ఎప్పుడూ లేని విధంగా వేల కోట్ల నిధులను తీసుకువచ్చి నగర రూపురేఖలు మార్చారన్నారు. నగరాభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి గంగుల కమలాకర్‌ను మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మంజుల, అనిత తదితరులు పాల్గొన్నారు.



కొత్తపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు

### కొత్తపల్లి పట్టణంలో

కొత్తపల్లి, నవంబర్ 6: కొత్తపల్లి పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌కు మద్దతుగా మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, పార్టీ నాయకులు ప్రచారం చేశారు. మున్సిపల్ పరిధిలోని 1, 6, 7, 10వ వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి గంగుల కమలాకర్‌ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### అభివృద్ధి చూసి గెలిపించండి

కరీంనగర్ రూరల్, నవంబర్ 6: కరీంనగర్ రూరల్ మండలం నగునూర్ గ్రామంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌ను గెలిపించాలని ఆయన సతీమణి గంగుల రజిత గ్రామస్తులను కోరారు. కరీంనగర్ రూరల్ మండలం నగునూర్ గ్రామంలో సోమవారం రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ సతీమణితో పాటు కుటుంబసభ్యులు ప్రచారం చేశారు. గ్రామస్తులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సాయిల వినయ్‌సాగర్, అంకమల్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీలు వరి భద్రయ్య, కస్తూరి రాంరెడ్డి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు తొంటి లక్ష్మయ్య, కస్తూరి శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సాయిల్ల మహేందర్, అంజయ్య, గంగుల కమలాకర్ కుటుంబ సభ్యులు అంభిక, సంతోష, మాజీ జడ్పీటీసీ సాహితి కుమారి, సుజాత, అనిత కుమారి, మధు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్‌రూరల్ : నగునూర్‌లో ప్రచారం చేస్తున్న గంగుల కమలాకర్ సతీమణి రజిత



37వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి

# ఓటు నిజాయితీగా వినియోగించుకోవాలి

- మెరుగైన సమాజం ఏర్పాటు అందరి బాధ్యత
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

కమాన్‌చౌరస్తా/కలెక్టరేట్, నవంబర్ 6: ఓటు హక్కు నిజాయితీగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో సోమవారం ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వీప్ ఓటు అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రేపటి భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని అందుకు అనువైన వారిని ఓటు ద్వారా ఎన్నుకోవాలన్నారు. వాహనాన్ని నడపాలంటే అందుకు డ్రైవింగ్ లైసెన్స్ ఎంత ముఖ్యమో, ప్రభుత్వాలను ఏర్పాటు చేయాలంటే ఓటు కూడా అంతే ముఖ్యమని, అందుకు 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు హక్కు విధిగా పొందాల్సి ఉంటుందన్నారు. మెరుగైన సమాజం కోసం అవసరమైన ప్రభుత్వాన్ని ఓటు ద్వారానే ఎంచుకోగలమని, అటువంటి ఓటు హక్కును స్వతంత్ర్యంగా వాడుకోవడం మాత్రమే కాకుండా, మన కుటుంబ సభ్యులు, ఇరుగుపొరుగు వారు కూడా సద్వినియోగం చేసుకునేలా చేసి వంద శాతం ఓటింగ్ సాధించాలన్నారు. ఓటు వినియోగించుకోలేనప్పుడు, ప్రశ్నించి ఎదురించే అధికారాన్ని కూడా కోల్పోతామనే భావన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ రవీందర్, స్వీప్ నోడల్ ఆఫీసర్ రమణా చారి, అసిస్టెంట్ స్వీప్ నోడల్ ఆఫీసర్ రవీందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లావణ్య, డాక్టర్ అరుణ, స్వీప్ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

## బీఆర్ఎస్‌లో చేరికలు



నాయకుడికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి గంగుల

కార్పొరేషన్, నవంబర్ 6: కరీంనగర్ రూరల్ మండలం నల్లగుంటపల్లి ఉప సర్పంచ్ వడ్లూరు అంజయ్య కరీంనగర్‌లోని నివాసంలో సోమవారం సాయంత్రం మంత్రి గంగుల కమలాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు మంత్రి గంగుల గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 29వ డివిజన్‌కు చెందిన పలువురు బీజేపీ నాయకులు మంత్రి గంగుల సమక్షంలో గులాబీ కండువా కప్పుకొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థించాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో 29వ డివిజన్ నుంచి మహేశ్, మురళీమనోహర్, సత్యనారాయణ, ప్రకాశ్, సందీప్, విజయ్, అబిజిత్, రాహుల్, శ్రీనివాస తదితరులున్నారు. ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, బీఆర్ఎస్ నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, సుంకిశాల సంపత్‌రావు, వడ్లూరి సతీశ్, కిరణ్, సుధాకర్ పాల్గొన్నారు.

## సంపూర్ణ వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ తరగతులు



ప్రతిజ్ఞ చేస్తున్న ఇంపాక్ట్ ప్రతినిధులు, అభ్యర్థులు

కమాన్‌చౌరస్తా, నవంబర్ 6: జిల్లా కేంద్రంలోని ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఇంపాక్ట్ ఆధ్వర్యంలో నిష్ణాతులైన వ్యక్తిత్వ వికాస నిపుణులతో సంపూర్ణ వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుతాడి తిరుపతి ఇన్‌చార్జిగా వ్యవహించగా, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువతీయువకులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంపాక్ట్ నేషనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అప్పన్న గారి వెంకట్రావ్ మాట్లాడుతూ, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే యువత తమకున్న సమయాన్ని ఎలా వినియోగించుకోవాలో వివరించారు. ఇంపాక్ట్ డైరెక్టర్ ప్రోగ్రాం ఇన్‌చార్జి కుతాడి తిరుపతి మాట్లాడుతూ, యువత భావోద్వేగాలకు గురి కాకుండా, ఏ పరిస్థితి ఉన్నా సరే పాజిటివ్‌గా మార్చుకొని తమకు అనుకూలంగా మార్చుకునే నిర్ణయాలు ఎలా తీసుకోవాలో వివరించారు. ట్రైనర్లు బోండ్ల రాజేందర్, సాయిబాబు, వెంకటేశ్వర్లు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## 15న మండల సర్వసభ్య సమావేశం

కరీంనగర్ రూరల్, నవంబర్ 6: కరీంనగర్ రూరల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 15న ఉదయం 11 గంటలకు ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో దివ్యదర్శన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సభ్యులు, అధికారులు హాజరు కావాలని పేర్కొన్నారు.

## ఆదాయ పన్ను ఆవశ్యకతను తెలుసుకోవాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, తదితరులు

కరీంనగర్ రూరల్, నవంబర్ 6: విద్యార్థులు, యువత ఆదాయపు పన్ను ఫైలింగ్, ఆవశ్యకతను క్షుణ్ణంగా తెలుసుకోవాలని ఓయూ వాణిజ్య విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సంధ్యారాణి సూచించారు. నగునూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీహరి ఆధ్వర్యంలో సోమవారం ఆదాయ పన్ను రిటర్న్‌లు, ఫైలింగ్‌పై వర్క్‌షాపు నిర్వహించగా, ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డిప్యూటీ డైరెక్టర్ జీ సమత, సమావేశ కర్త డాక్టర్ సుహాసిని, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ ఉమాదేవి, రాధిక, అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.